

శ్రీ వారాహిదేవి అమ్మవారు, శ్రీ చండికాదేవి అమ్మవారు, శ్రీ సదాశివ మూర్తి, శ్రీ రాజశ్యామల అమ్మవారు, 10 దశమహావిద్యల అమ్మవార్లు, 7 సప్తమాతృకల అమ్మవార్లు, శ్రీ మానసాదేవి, శ్రీ రాజరాజేశ్వరిదేవి, శ్రీ ప్రత్యంగిరాదేవి, శ్రీ రాధాకృష్ణులు, 36 అడుగుల శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారు, 36 అడుగుల శ్రీ కాలభైరవ స్వామి వారు, బ్రహ్మ, విష్ణు మరియు అష్టదిక్పాలకులుమొదలగు 36 ఆలయాలు

# విగ్రహ ప్రతిష్ఠ మరియు మహాకుంభాభిషేక మహోత్సవ ప్రత్యేక శుభ ఆహ్వానములు

ది. 25-06-2026 గురువారం నుండి ది.29-06-2026 సోమవారం వరకు కార్యక్రమాలు జరుగును



శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు
జనసేన పార్టీ అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు

## ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం

భూలోకంలో కైలాశ వైకుంఠ మహాశక్తి విశిష్ట పుణ్యక్షేత్రం,
బలరామకృష్ణనగర్, గాదరాడ గ్రామం , కోరుకొండ మండలం,
తూ.గో. జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533289

సెల్ : 8297869999, 8297879999
website : www.omsivasakthipeetam.org
email : omsivasakthipeetamgadarada@gmail.com



శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు
వ్యవస్థాపక ధర్మకర్త - ఓం శివశక్తి పీఠం
శాసనసభ్యులు ,రాజానగరం నియోజకవర్గం

# ఓం శివ శక్తి పీఠం - శంబాల నగరం ఆలయాల విశిష్టత

ఈ భూలోకంలో పరిపూర్ణంగా వుండే సచ్చిదానంద స్వరూపమైన పరమాత్మ భూమండలం అంతావెలసి వారిని నమ్ముకున్న భక్తులకు అండగా నిలిచి వారి కోరికలను, కష్టాలను తీర్చి అనుగ్రహించుచున్నారు. ఎన్నో మహిమలు, అద్భుతాలు సృష్టించి భక్తులు కోరిన కోర్కెలను తీర్చుచున్నారు. ఈ భూలోకంలో పురాతనమైన స్వయంభూగా వెలసిన పరమేశ్వరుని జ్యోతిర్లింగ ఆలయాలు, అమ్మవార్ల అష్టాదశ శక్తిపీఠాల ఆలయాలు, వివిధ రూపాలలో వెలసిన విష్ణుమూర్తి ఆలయాలు, ప్రాంతాల వారీగా స్వయంభూగా వెలసిన దేవతామూర్తుల ఆలయాలలో ఎన్నో అద్భుతమైన సంఘటనలు, నిర్మాణ రహస్యాలు ఇప్పటికీ సైన్సుకి అంతుపట్టని విధంగా ఉన్నాయి. కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం నాలుగు యుగాలుగా సిద్ధపురుషులు, ఆదిగురువులు, యోగులు, మునులు, మహారాజులు, పీఠాధిపతులు, పండితులచే ఆయా ప్రాంతాలలో నిర్మించబడిన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు మరియు మహాశక్తి ఆలయాలలో ఇప్పటికీ నిత్య దీపదూప నైవేద్యాలు, అర్చనలు, అభిషేకాలు, యజ్ఞయాగాలు, కళ్యాణాలు, లోక కళ్యాణార్ధం కైంకర్యాలు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రపంచ శాంతికోసం, దేశ సౌభాగ్యంకోసం, ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షించడం కోసం, భూలోకం పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండడం కోసం, మానవాళిని ధర్మబద్ధంగా, న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, శాంతియుతంగా, ప్రేమాయుతంగా జీవించడం కోసం, ధనధాన్యాలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలు, ఇష్టకార్యసిద్ధి, మనోవాంఛ ఫలసిద్ధి, ఉద్యోగ వ్యాపారాభివృద్ధి, వంశాభివృద్ధి, లోకం సుభిక్షంగా ఉండి లోక కళ్యాణం కొరకు ఆదిగురువులు, సిద్ధగురువులు, రాజయోగులు, పీఠాధిపతులు, మఠాదిపతులు, పండితులు, ఆధ్యాత్మికవేత్తల ఆధ్వర్యంలో స్వయంభూగా వెలసిన ప్రముఖ ఆలయనమూనాలు, మూలవిరాట్ నమూనాలు అనుసరించి శైవం, వైష్ణవం, శాక్తేయం, గాణాపత్యం, సౌరం, కౌమారం మొదలగు హిందూమతంలో ఉండే దైవ శాస్త్రాల ప్రకారం అన్ని దేవతలకు విడివిడిగా దేవాలయాలు, లోకంలో ఉండే షణ్మత దేవతల్ని వేద, శివాగమ, వైష్ణవాగమ, శిల్ప శాస్త్రానుసారంగా "శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య సౌందర్యలహరి మహాసంస్థాన ఆశ్రమము" వారిచే "ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం" లో శైవ, వైష్ణవ, మహాశక్తి 54 దేవాలయాలు 84 దేవతామూర్తులను యంత్ర-మంత్ర-తంత్రములతో 2015 జనవరి 26 న ప్రతిష్ఠించడమైనది. అదే ప్రాంగణంలో ది. 25-06-2026 తేదీన నూతనంగా నిర్మించబడిన 36 దేవాలయాలు 57 దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట కొరకు సంకల్పించడమైనది.


ఈ క్షేత్రంలో ఆలయాలు శ్రీ చండీ సదాశివ పీఠం, సదాశివమూర్తి మరియు చండికా ఆలయం, శ్రీ వారాహిదేవి అమ్మవారి ఆలయము, శ్రీ రాజశ్యామల అమ్మవారి ఆలయం, శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయం, శ్రీ తారాదేవి అమ్మవారి ఆలయం, శ్రీ త్రిపురభైరవిదేవి అమ్మవారి ఆలయం, శ్రీ ధుమావతిదేవి అమ్మవారి ఆలయం, శ్రీ చిన్నమస్థదేవి అమ్మవారి ఆలయం, శ్రీ షోడసిదేవి అమ్మవారి ఆలయం, శ్రీ భువనేశ్వరి అమ్మవారి ఆలయం, శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయం, శ్రీ రాజమాతంగి అమ్మవారి ఆలయం, శ్రీ కమలాత్మికదేవి అమ్మవారి ఆలయం, బ్రాహ్మణి అమ్మవారి ఆలయం, మహేశ్వరి అమ్మవారి ఆలయం, శ్రీ కౌమారిదేవి అమ్మవారి ఆలయం, శ్రీ వైష్ణవిదేవి అమ్మవారి ఆలయం, శ్రీ ఇంద్రానిదేవి అమ్మవారి ఆలయం, శ్రీ చాముండిదేవి అమ్మవారి ఆలయం, శ్రీ మానస దేవి ఆలయం, ప్రత్యంగరిదేవి అమ్మవారి ఆలయం, శ్రీ రాజరాజేశ్వరిదేవి అమ్మవారి ఆలయం, శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం, శ్రీశ్రీశ్రీ తారకేశ్వరస్వామి ఆయం, శ్రీశ్రీశ్రీ తారకేశ్వరిదేవి అమ్మవారి ఆలయం, శ్రీ సోమనాధ లింగం ఆలయం, శ్రీ మల్లిఖార్జున లింగం ఆలయం, శ్రీ మహాకాళేశ్వర లింగం ఆలయం, శ్రీ ఓంకారేశ్వర లింగం ఆలయం, శ్రీ వైద్యనాధలింగేశ్వర ఆలయం, శ్రీ భీమశంకర లింగం ఆలయం, శ్రీ రామేశ్వర లింగం ఆలయం, శ్రీ నాగేశ్వర లింగం ఆలయం, శ్రీ విశ్వేశ్వర లింగం ఆలయం, శ్రీ త్రయంబకేశ్వర లింగం ఆలయం, శ్రీ కేధారేశ్వర లింగం ఆలయం, శ్రీ ఘృష్ణేశ్వర లింగం ఆలయం, శ్రీ పంచభూత లింగం (పశుపతినాధ) ఆలయం, శ్రీ వల్లీదేవసేన షణ్ముఖ స్వామి దేవాలయం, సతీసమేతంగా, వాహన సమేతంగా నవగ్రహాలు ఆలయం, శ్రీ కాలభైరవ ఆలయం, చండీశ్వరుని ఆలయం, నాట్య గణపతి ఆలయం, దక్షిణామూర్తి ఆలయం, లింగోద్భవ మూర్తి ఆలయం, బ్రహ్మ ఆలయం, గౌరీ ఆలయం, చర , స్థిర నందీశ్వరుల ఆలయం, శ్రీ భూదేవి శ్రీదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీ సద్గురు సాయిబాబా మందిరం, శ్రీ కోదండరామాలయం, శ్రీ రమా సత్యనారాయణస్వామి దేవాలయం, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం, శ్రీ సూర్యనారాయణమూర్తి ఆలయం, శ్రీ నాగదేవత ఆలయం, శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం, శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం, శ్రీ అష్టలక్ష్మీ సహిత లక్ష్మీదేవి ఆలయం, శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి ఆలయం, శ్రీ గాయత్రీ దేవి ఆలయం,శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి పీఠం, ఆలయం, శ్రీ శాంకరీదేవి పీఠం, ఆలయం, శ్రీ కామాక్షిదేవి పీఠం, ఆలయం, శ్రీ శంకులాదేవి పీఠం, ఆలయం, శ్రీ చాముండేశ్వరీదేవి పీఠం, ఆలయం, శ్రీ జోగులాంబదేవి పీఠం, ఆలయం, శ్రీ బ్రమరాంభికాదేవి పీఠం, ఆలయం, శ్రీ మహాలక్ష్మీదేవి పీఠం, ఆలయం, శ్రీ ఏకానీరాదేవి పీఠం, ఆలయం, శ్రీ మహంకాళీదేవి పీఠం, ఆలయం, శ్రీ పురుహూతికాదేవి పీఠం, ఆలయం, శ్రీ గిరిజాదేవి పీఠం, ఆలయం, శ్రీ మాణిక్యాంబదేవి పీఠం, ఆలయం, శ్రీ కామరూపిణీదేవి పీఠం, ఆలయం, శ్రీ మారవీశ్వరీ దేవి పీఠం, ఆలయం, శ్రీ వైష్ణవీదేవి పీఠం, ఆలయం, శ్రీ మంగళ గౌరిదేవి వీఠం, ఆలయం, శ్రీ విశాలాక్షిదేవి పీఠం, ఆలయం, శ్రీ సరస్వతిదేవి పీఠం, ఆలయం, రాధా కృష్ణులు అమ్మవారి ఆలయం, 36 అడుగుల సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం, 36 అడుగుల కాలభైరవ స్వామి వారి ఆలయం, ఇంద్రుడు ఆలయం, అగ్ని దేవుడు ఆలయం, యముడు ఆలయం, నివృత్తుడు ఆలయం, వరుణుడు ఆలయం, వాయుదేవుడు ఆలయం, కుబేరుడు ఆలయం, ఈశ్వరుడు ఆలయం, విష్ణు ఆలయం, బ్రహ్మ ఆలయం, సప్త నదీ జలాలతో కూడిన పుణ్య పుష్కరిణి లో కొలువైయున్న అర్ధనారీశ్వరుడు 27 అడుగుల విగ్రహం మరియు ఆలయం, వసంత మండపం మరియు 27 నక్షత్రముల నక్షత్రవనం, 9 గ్రహముల గ్రహవనం, 12 రాశుల రాశివనం, గోసాల, నిత్య అన్నదానం, దేవతాకళ్యాణమండపం, భక్తులకు ఉచితవసతి, ధ్యానపిరమిడ్ కలియుగంలోనే ఏకైక హరిహర, మహాశక్తి హిందూ ఆధ్యాత్మిక ఆలయసముదాయాల విశిష్ట పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రంలో హిందూమతంలో ఉన్న అన్ని దేవతలను విడివిడిగా ఉన్న ఆలయాల్లో ఒకేసారి ఒకే ప్రాంగణంలో దర్శించే మహాభాగ్యము కలిగిన ఏకైక పుణ్యక్షేత్రం "ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం".

ఈ క్షేత్రంలో ప్రతిరోజు గోపూజ, అభిషేకము, అర్చనలు, పూజలు, బాలభోగములు, రాజభోగములు, సంధ్యా భోగములు, పర్వదినములలో విశిష్ట కార్యక్రమములు, ప్రత్యేక అభిషేకములు, జపములు, అర్చనలు, హోమములు, కళ్యాణములు నిర్వహించబడును. విశాలమైన ప్రాంగణంలో యజ్ఞ యాగాదులు నిర్వహించుట కొరకు యాగశాల నిర్మించడమైనది. ఈ క్షేత్రం దర్శించి అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, వ్యాపారాభివృద్ధి, కళ్యాణప్రాప్తి, సంతానప్రాప్తి, విద్యాప్రాప్తి, ఉద్యోగప్రాప్తి, మనోవాంఛా ఫలసిద్ధి, ఇష్ట కార్యసిద్ధి పొందుదురు. అంతేకాకుండా జాతకదోషాలు, నామనక్షత్రదోషాలు, జన్మ నక్షత్రదోషాలు, కాలసర్ప దోషాలు, ఏలినాటిశనిదోషాలు, గ్రహదోషాలు, గృహదోషాలు మరియు రాహుకేతువుల దోషములు గలవారు దోష పరిహార పూజలు, అభిషేకాలు, జపములు, హోమములు చేయించుకొని దోష పరిహారం పొందుటకు అనుకూలమైన క్షేత్రం "ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం" . ఈ క్షేత్రంలో నామకరణములు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసములు, ఉపనయనములు, వివాహములు ఉచితంగా చేసుకొనుటకు తగిన ఏర్పాట్లు కలవు. కావున దర్శించండి.. తరించండి.

# ప్రతిష్ఠ చేయనున్న దేవత మూర్తులు



శ్రీ వారాహి దేవి అమ్మవారు



శ్రీ సదాశివ మూర్తి



శ్రీ చండికా దేవి



శ్రీ రాజశ్యామల అమ్మవారు

**శ్రీ సదాశివమూర్తి స్వామి వారు :** శివ పురాణంలోని రుద్ర సంహిత ప్రకారం సదాశివుడు, పరాశక్తిల నుండి బ్రహ్మ, విష్ణు, రుద్రులు జన్మించారు. ఈ విశ్వసృష్టి చక్రానికి సాక్షి అయిన మహాసదాశివుడు, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా, రూపాధ్యాయన గ్రంథాన్ని అనుసరించి 25 తలలు, 50 చేతులు, 48 ఆయుధాలు మరియు 2 అభయ హస్తాలతో "ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం" నందు ప్రతిష్టించబడుతుంది. ఈ 25 తలలులో 9 తలలు వరుసక్రమం మానవాళి జీవన స్థితిగతులను నిర్ణయించే నవగ్రహాలకు ప్రతీక, 7 తలలు వరుసక్రమం జ్ఞానాన్ని ప్రసాదించే సప్తఋుషులకు ప్రతీక, 5 తలలు వరుసక్రమం ప్రత్యక్ష దైవాలై సృష్టిని నడిపించే పంచభూతాలకు ప్రతీక, 3 తలలు వరుసక్రమం సృష్టి స్థితి లయలకు కారకులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ప్రతీక, పైన ఉదహరించిన అన్ని రూపాలు మొదటి శిరస్సు నందు ఇమిడీకృతమై సదాశివ మూర్తిగా సమస్త బ్రహ్మాండం తన ఆధీనంలోనే ఉందని స్వామివారు దర్శనమిస్తారు. స్వయంభూగా వెలసిన ఆలయ నమూనాలు మరియు మూలవిరాట్ నమూనాలను అనుసరిస్తూ "ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం" నందు సదాశివ మూర్తి వారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ స్వామివారిని దర్శించండి తరించండి .

**చండికా దేవి అమ్మవారు :** హిందూ పురాణాల ప్రకారం సదాశివుని భార్య అయిన చండికా దేవి అత్యంత శక్తివంతమైన, ఉగ్రమైన మరియు కరుణామయమైన రూపం. మార్కండేయ పురాణంలోని 'చండీ సప్తశతి' లోని 700 శ్లోకాల ద్వారా అమ్మవారి మహిమలు వర్ణించబడ్డాయి. సృష్టిలో రాక్షసుల బాధలు ఎక్కువైనప్పుడు, దేవతల ప్రార్థన మేరకు పరమశివుని ఆదేశంతో సమస్త దేవతల తేజస్సు ఒకచోట చేరి మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి రూపాలుగా ఉద్భవించిన త్రిశక్తుల సమ్మేళనమే చండికాదేవి. కాబట్టి మన కార్య సాధనలో అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించుటకు మహాలక్ష్మి అమ్మవారు గానూ, యుక్తిని, శక్తిని, ధైర్యాన్ని ప్రసాదించుటకు కాళికా అమ్మవారు గాను, పరిపూర్ణమైన జ్ఞానం అందించడానికి మహాసరస్వతి అమ్మవారు గాను ముగ్గురు అమ్మవార్ల ప్రతిరూపంగా చండికా దేవిని మనం ప్రతిష్ఠిస్తున్నాము. కలియుగంలో చండీసప్తశతి పటించినా, చండీ హోమం చేసినా, ఉత్తర క్షణంలో భక్తుల కోరికలు నెరవేరతాయని పురాణాలు చెబుతున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయ నమూనాలు మరియు మూలవిరాట్ నమూనాలను అనుసరిస్తూ "ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం" నందు చండికా దేవి అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .

**శ్రీ వారాహి దేవి అమ్మవారు :** శ్రీ వారాహి దేవి సప్తమాతృకలలో ఐదవ అమ్మవారు మరియు శ్రీ లలితా త్రిపురసుందరిదేవికి సర్వసేనాధిపతి (దండనాథా). వరాహ ముఖం, ఎనిమిది చేతులతో భక్తులను రక్షించే ఈ శక్తివంతమైన దేవత, మహావిష్ణువు వరాహ అవతార స్త్రీ శక్తి రూపం. వారాహి దేవిని ఆరాధించడం వల్ల శత్రుబాధలు పటాపంచలవుతాయి. కోర్టు కేసులు, భూమి వివాదాలు అనుకూలంగా మారుతాయి. చేతబడి, నరఘోష, ఈర్ష్య, మరియు దిష్టి దోషాల వంటి నకారాత్మక శక్తులను వారాహి దేవి తన ఉగ్రత్వంతో తరిమికొడుతుంది. ఈమె వరాహమూర్తి శక్తి కావడం చేత భూలాభాన్ని మరియు అపారమైన సంపదను ప్రసాదిస్తుంది. స్వయంభూగా వెలసిన ఆలయ నమూనాలు మరియు మూలవిరాట్ నమూనాలను అనుసరిస్తూ "ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం" నందు వారాహి దేవి అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .

**శ్రీ రాజశ్యామల అమ్మవారు :** శ్రీ రాజశ్యామల అమ్మవారు (మాతంగి దేవి) లలితా త్రిపురసుందరి దేవి ఆలోచనా శక్తి నుండి ఆవిర్భవించిన ఆమె ప్రధాన మంత్రి (మంత్రిణి). సంగీతం, కళలు, బుద్ధి, రాజకీయాధికారాలకు అధిష్టాన దేవత. "రాజశ్యామల" పేరులోనే ఉన్నట్లుగా, ఈమెను పూజించడం వల్ల సమాజంలో ఉన్నత పదవులు, కీర్తి, రాజకీయ విజయం లభిస్తాయి. మాట తీరు మెరుగై, ఎదుటివారిని ఆకట్టుకునే శక్తి లభిస్తుంది. సంగీత సాధన చేసేవారు ఈమెను ఉపాసించడం వల్ల శీఘ్రంగా కళాసిద్ధి కలుగుతుంది. స్వయంభూగా వెలసిన ఆలయ నమూనాలు మరియు మూలవిరాట్ నమూనాలను అనుసరిస్తూ "ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం" నందు రాజశ్యామల దేవి అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .

# ప్రతిష్ఠ చేయనున్న దేవత మూర్తులు

హిందూ సనాతన ధర్మంలో ఆదిపరాశక్తి యొక్క పది అత్యున్నత మరియు శక్తివంతమైన స్వరూపాలను దశమహావిద్యలు అంటారు. ఇవి విశ్వాన్ని శాసించే పది రకాల జ్ఞానాలకు మరియు శక్తులకు ప్రతీకలు. ఉగ్రరూపమైన కాళికాదేవి నుండి అత్యంత సౌమ్యమైన కమలాత్మిక వరకు ఇందులో అమ్మవారి వివిధ రూపాలు పూజించబడతాయి. దేవీ పురాణం ప్రకారం సతీదేవి తన భర్త పరమశివుని అనుమతి లేకుండానే తన తండ్రి దక్ష ప్రజాపతి తలపెట్టిన యజ్ఞానికి వెళ్లాలని నిశ్చయించుకుంటుంది. అప్పుడు శివుడు ఆమెను వారించి, ఆహ్వానం లేకుండా వెళ్ళిన యెడల అవమానం జరుగుతుందని చెబుతాడు. ఆ సమయంలో సతీదేవి తన శరీరం నుండి దివ్యమైన, మహోత్కృష్టమైన పది రూపాలలో అమ్మవార్లు ఉద్భవింపచేసి తన శక్తిని పరమశివునికి తెలియజేసింది. అవి కాళికా , తారా , షోడశి , భువనేశ్వరి, త్రిపుర భైరవి, చిన్నమస్తా, ధూమావతి, బగలాముఖి , మాతంగి , కమలాత్మిక దేవి అవతారాలు దశమహావిద్యలుగా ప్రసిద్ధి చెందాయి. భూమండలంలో పది దశమహావిద్యల అమ్మవార్లు వెలసిన ప్రదేశాలలో అక్కడి ఆలయాలు దేవతామూర్తులు ఏవిధంగా ఉంటాయో అదేవిధంగా ఈ ఓం శివశక్తి పీఠం - శంబాల నగరంలో ఈ పది దశమహావిద్యల అమ్మవార్ల ఆలయాలు విడివిడిగా భూమండలంలో ఎక్కడా లేని విధంగా నిర్మించడమైనది. నిత్యం అభిషేకాలు, అర్చనలు, దూప దీప నైవేద్యాలు, యజ్ఞ యాగాలు, హోమ క్రతువులు ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం ఆధ్వర్యంలో నిర్వహించబడును. దర్శించండి పరిపూర్ణ అనుగ్రహం పొంది తరించండి.



**శ్రీ కాళికాదేవి :** ఓం కాళికాయైన విద్మహే, శ్మశాన వాసిన్యై చ ధీమహి, తన్నో అఘోర ప్రచోదయాత్ ॥

కృష్ణ వర్ణంతో ప్రకాశించే శ్రీకాళీదేవి దశమహావిద్యలలో మొదటి మహావిద్య. శ్రీకాళీదేవి ఉపాసన ఎంతో ఉత్కృష్టమైనదిగా శాక్తేయ సంప్రదాయం చెబుతోంది. శ్రీకాళీ మహా విద్యని ఆరాధిస్తే సకల వ్యాధుల నుంచి, బాధల నుంచి విముక్తి కలుగుతుంది. శత్రు నాశనం, దీర్ఘాయువు, సకలలోక పూజత్వం సాధకుడికి కలుగుతుంది. శనికి అంతరిక్ష దేవత శ్రీ కాళికాదేవి. జాతకుడికి శనిగ్రహదోష నివారణ జరుగుతుంది. పుష్య, అనురాధ, ఉత్తర భాద్రపద నక్షత్రం వారు ఈ అమ్మవారిని పూజిస్తే శుభఫలితాలు కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో కాళికా దేవి అమ్మవారిని ప్రతిష్టించడం కొరకు సంకల్పించడమైనది. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని ప్రతిష్టించడం కొరకు సంకల్పించడమైనది. అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



**శ్రీ తారా దేవి :** "ఓం ఏక జటాయై చ విద్మహే, నీల సరస్వత్యై చ ధీమహి, తన్నో తారా ప్రచోదయాత్ ॥

దశ మహావిద్యలలో రెండవ మహా విద్య శ్రీతారాదేవి. శ్రీతారాదేవి వాక్కుకి అధిదేవత. ఈ దేవిని నీలసరస్వతి అని కూడా పిలుస్తారు. తారాదేవి సాధనవల్ల.. శత్రునాశనం, దివ్యజ్ఞానం, వాక్సిద్ధి, ఐశ్వర్యం, కష్టనివారణ సాధకుడికి లభిస్తుంది. గురుగ్రహానికి అంతరిక్ష అధిదేవత తారామహాదేవి. స్త్రీలకు భర్త సుఖం, సాంఘికంగా ఉన్నతి, ప్రాణాపాయ పరిస్థితులు వచ్చినపుడు, పరిస్థితులు చేజారిపోయినపుడు ఈ శక్తిని ఆరాదిస్తే బాధ నివారణ జరుగుతుంది. బృహస్పతి పునర్వసు, విశాఖ, పూర్వ భాద్రపద నక్షత్రం వారు ఈ అమ్మవారిని పూజిస్తే శుభఫలితాలు కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని లోకకల్యాణం కొరకు శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



**శ్రీ షోడసీ దేవి :** ఓం త్రిపురాయై చ విద్మహే , క్లీం కామేశ్వర్యై చ ధీమహి , తన్నో సౌస్తన్న : ప్రచోదయాత్ ॥

అరుణారుణ వర్ణంతో ప్రకాశించే శ్రీషోడశీదేవి దశమహావిద్యలలో 3వ మహావిద్యగా ప్రసిద్ధిపొందింది. పరమ శాంతి స్వరూపిణి అయిన ఈ దేవిని లలిత అని, రాజరాజేశ్వరి అని, మహాత్రిపురసుందరి అని అంటారు. ఎంతో మహిమాన్వితమైన ఈ మహావిద్యని ఉపాసిస్తే ఆ సాధకుడికి అన్నిరకాల కష్టనష్టాలనుంచి విముక్తి మానసికశాంతి, భోగం, మోక్షం కలుగుతాయి. బుధగ్రహానికి అధిదేవత 'షోడశీ' మహాదేవి. జ్యోతిష, వైద్య, వైజ్ఞానిక, గణిత, నాటక, సంగీత, న్యాయ, మీమాంస శాస్త్రాధ్యయనం చేసేవారు ఈ మహాదేవిని శాస్త్రోక్తంగా ఆరాధించుటవల్ల బుధగ్రహ బాధానివారణ జరిగి మేధాశక్తి పెంపొందుతుంది. బుధ ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్రం వారు ఈ అమ్మవారిని పూజిస్తే శుభఫలితాలు కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని లోకకల్యాణం కొరకు శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



**శ్రీ భువనేశ్వరి దేవి :** ఓం నారాయణ్యై చ విద్మహే , భువనేశ్వర్యై చ ధీమహి , తన్నో దేవీ ప్రచోదయాత్ ॥

దశ మహావిద్యలలో 4వ మహావిద్య శ్రీ భువనేశ్వరీదేవి ఉదయించే సూర్యుడిలాంటి కాంతితో ప్రకాశించే ఈ దేవి సంపూర్ణ సౌమ్యస్వరూపిణి. ఈ దేవిని ఉపాసించే సాధకుడికి మూడో కన్ను తెరుచుకుంటుంది. భూత భవిష్యత్ వర్తమానాలు తెలుసుకునే శక్తి లభిస్తుంది. అంతేకాదు, రాజ్యాధికారాన్ని సమస్త సిద్ధుల్ని సకల సుఖభోగాల్ని ఈదేవి అనుగ్రహంతో సాధకులు పొందవచ్చు. చంద్రునకు అధిదేవత భువనేశ్వరీదేవి అమ్మవారు. పిచ్చి, ఉన్మాదము, హిస్టీరియా, మానసిక వికారాలు, కామప్రకోపాలు, గర్భాశయ వ్యాధులతో బాధపడేవారు శ్రీ భువనేశ్వరీ స్తోత్రం, కవచం లేదా హృదయం పారాయణ చేయుటవల్ల చంద్రగ్రహ బాధా నివారణ జరుగుతుంది. రోహిణి, హస్త, శ్రవణ నక్షత్రం వారు ఈ అమ్మవారిని పూజిస్తే శుభఫలితాలు కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని లోకకల్యాణం కొరకు శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



**శ్రీ త్రిపుర భైరవి దేవి :** త్రిపురాయై చ విద్మహే , భైరవియై చ ధీమహి, తన్నో దేవీ ప్రచోదయాత్ ॥

దశ మహావిద్యలలో 5వ మహావిద్య భైరవి ఈ దేవిని ప్రచండ చండీ అని కూడా పిలుస్తారు. శాక్తేయ సంప్రదాయంలో భిన్నమస్తాదేవికీ ఎంతో ప్రశస్తివుంది. ఈ దేవిని నిష్టతో ఉపాసిస్తే సరస్వతీ సిద్ధి, శత్రువిజయం, రాజ్యప్రాప్తి, పూర్వజన్మ పాపాలనుంచి విముక్తి లభిస్తుంది. అంతేకాదు, ఎటువంటి కార్యాలనైనా అవలీలగా సాధించే శక్తి ఈ దేవి ప్రసాదిస్తుంది. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని లోకకల్యాణం కొరకు శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .

**శ్రీ చిన్నమస్తా దేవి :** వైరోచనియై చ విద్మహే, ఛిన్నమస్తాయై చ ధీమహి , తన్నో దేవీ ప్రచోదయాత్ ॥




దశమహావిద్యలలో 5వ మహా విద్య వేలసూర్యుల కాంతితో ప్రకాశించే ఈ దివ్యశక్తి స్వరూపిణి ఆర్తత్రాణ పరాయణి అయిన ఈ మహావిద్యని ఆరాధిస్తే వివిధ సంకటాల నుంచి, బాధల నుంచి విముక్తి లభిస్తుంది. సకల సుఖభోగాలను పొందే శక్తి, సకల జనాకర్షణ, సర్వత్రా ఉత్కర్షప్రాప్తి సాధకుడికి కలుగుతుంది. రాహువుకు అంతరిక్ష అధిదేవత ఛిన్నమస్తాదేవి. ఈ శక్తి కంఠాన్ని ఖండించుకొని, రక్తధారల్ని త్రాగే శక్తిగా చిత్రీకరింపబడింది. ఛిన్నమస్తాదేవిని విధివిధానంగా ఉపాసించటంవల్ల రాహుగ్రహ దుష్పరిణామాలను నివారించబడతాయి. ఆరుద్ర, స్వాతి, శతభిష నక్షత్రం వారు ఈ అమ్మవారిని పూజిస్తే శుభఫలితాలు కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని ప్రతిష్టించడం కొరకు సంకల్పించడమైనది. అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .

**శ్రీ ధూమావతి దేవి :** ఓం ధూమావత్యై చ విద్మహే, సంహారిన్యై చ ధీమహి, తన్నో ధూమా ప్రచోదయాత్ ॥





దశ మహావిద్యలలో 7వ మహావిద్య.. ధూమ వర్ణంతో దర్శనమిచ్చే శ్రీ ధూమవతీ దేవికి చెందింది. ఈ దేవతకి ఉచ్చాటనదేవత అని పేరు. తన ఉపాసకుల కష్టాల్ని, దరిద్రాల్ని ఉచ్చాటన చేసి అపారమైన ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తుంది. ఈ ధూమవతీదేవి ఆరాధనవల్ల సాధకుడికి వివిధ వ్యాధుల నుంచి, శోకాల నుంచి విముక్తి లభిస్తుంది. ధూమవతీదేవి కేతువుకు అధిదేవతగా నిర్దేశించింది.మంత్రశాస్త్రంలో ఈ దేవతకు ప్రత్యేక స్థానం వున్నది. ఈ ధూమావతీదేవి కరుణ లేనిదే మహాత్ములు కూడ మృగాల్లా ప్రవర్తిస్తారు కనుక శ్రీ ధూమవతీ దేవిని ఆరాధించటం వల్ల కేతుగ్రహ దోషనివారణ పొందవచ్చును. అశ్విని, మాఘ, మూల నక్షత్రం వారు ఈ అమ్మవారిని పూజిస్తే శుభఫలితాలు కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని ప్రతిష్టించడం కొరకు సంకల్పించడమైనది. అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .

**శ్రీ బగలాముఖి దేవి :** బగళాయై చ విద్మహే, స్తంభిన్యై చ ధీమహి, తన్నో పీతాంబరీ ప్రచోదయాత్ ॥




దశమహావిద్యలలో 8వ మహావిద్య.. పసుపు వర్ణంతో ప్రకాశించే శ్రీబగళాముఖీ దేవికి చెందింది. స్తంభన దేవతగా ప్రసిద్ధి పొందిన ఈ మహాదేవి ఉపాసన వల్ల సాధకుడికి శత్రువుల వాక్కుని స్తంభింపచేసే శక్తి లభిస్తుంది. ముఖ్యంగా కోర్టు వ్యవహారాల్లో, వాదప్రతివాద విషయాల్లో ఎదుటిపక్షం వారి మాటల్ని స్థంభింపచేసి వ్యవహార విజయాన్ని సాధకులకు ప్రసాదిస్తుంది. కుజుడికి అధిదేవత బగళాముఖీదేవి అమ్మవారు. ఈ తల్లి అనుగ్రహం కలిగితే కుజగ్రహ బాధనుండి విముక్తి లభిస్తుంది. అద్భుతాలు, సాహసకృత్యాలు చేసేవారు, మిలటరీ, పోలీసు, రెవిన్యూ, శాఖల్లో పనిచేసేవారు, భూసంబంధ, కోర్టు సంబంధ, బలవత్తర శత్రుసంబంధ వ్యవహారాలవారికి, క్రూరమృగాలను, ఉగ్రవాదుల్ని, ముఠా నాయకుల్ని లొంగదీసే వారికి ఈ శక్తిని ఆరాధించటంవల్ల ఫలితం వుంటుంది. కుజగ్రహ దోషం వల్ల బాధలు పడుతున్నవారు శ్రీ బగళాముఖి దేవిని యంత్ర, మంత్ర, తంత్ర ప్రక్రియల ద్వారా ఆరాధించటం వల్ల గొప్ప ఫలితం లభిస్తుంది. మృగశిర, చిత్ర, ధనిష్ట నక్షత్రం వారు ఈ అమ్మవారిని పూజిస్తే శుభఫలితాలు కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని ప్రతిష్టించడం కొరకు సంకల్పించడమైనది. అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .

**శ్రీ మాతంగి దేవి :** ఓం మాతంగ్యై చ విద్మహే, ఉచ్చిష్ట చాండాలిన్యై చ ధీమహి, తన్నో దేవి ప్రచోదయాత్ ॥




దశ మహావిద్యలలో తొమ్మిదవ మహావిద్య.. మరకతమ వర్ణంతో ప్రకాశించే శ్రీ మాతంగీదేవికి చెందింది. వశీకరణ దేవతగా ప్రశస్తి పొందిన మాతంగీదేవికి రాజమాతంగీ, లఘుశ్యామలా, ఉచ్ఛిష్టచండాలి, అనే పేర్లతో కూడా ఈ దేవిని పిలుస్తుంటారు. ఈ దివ్య స్వరూపిణి ఉపాసనవల్ల వాక్సిద్ధి, సకల రాజ స్త్రీ పురుష వశీకరణాశక్తి, ఐశ్వర్యప్రాప్తి సాధకుడికి లభిస్తాయి. సూర్యగ్రహానికి అధిదేవత మాతంగీదేవి అమ్మవారు. మాతంగీ స్తోత్రాన్ని కాని, హృదయాన్ని కాని, కవచాన్ని కాని ప్రతిరోజూ పఠించటం వల్ల రవిగ్రహ దోషాలు, పీడలు నివారించబడతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. కృత్తిక , ఉత్తర ఫల్గుణి, ఉత్తర ఆషాడ నక్షత్రం వారు ఈ అమ్మవారిని పూజిస్తే శుభఫలితాలు కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని ప్రతిష్టించడం కొరకు సంకల్పించడమైనది. అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .

**శ్రీ కమలాత్మిక దేవి :** ఓం కమలాయై చ విద్మహే, జగత్ ప్రసూత్యై చ ధీమహి, తన్నో దేవీ ప్రచోదయాత్ ॥




పద్మాసనాసీనయై స్వర్ణకాంతులతో ప్రకాశించే శ్రీ కమలాత్మికాదేవి దశ మహావిద్యలలో 10వ మహావిద్యగా ప్రశస్తి పొందింది. సకల ఐశ్వర్య ప్రదాయిని అయిన ఈదేవికి కమలాత్మిక లక్ష్మీస్వరూపిణి అని అర్థం. శాంత స్వరూపిణి అయిన ఈ మహావిద్యని ఉపాసిస్తే సకలవిధ సంపదల్ని పుత్రపౌత్రాభివృద్ధిని, సుఖసంతోషాల్ని సాధకుడికి శ్రీ కమలాత్మికాదేవి ప్రసాదిస్తుంది. శుక్రునకు అంతరిక్ష అధిదేవత కమలాత్మకాదేవి. జీవితంలో సుఖాలు పొందాలన్నా, కళాకారునిగ రాణించాలన్నా, ప్రేమ వ్యవహారాలు ఫలించాలన్నా, కమలామహావిద్య స్తోత్రం, కవచం, హృదయం పారాయణ చేస్తూ వుంటే సత్ఫలితాలు కలుగుతాయి. భరణి, పూర్వ ఫాల్గుణి, పూర్వ ఆషాఢ నక్షత్రం వారు ఈ అమ్మవారిని పూజిస్తే శుభఫలితాలు కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని ప్రతిష్టించడం కొరకు సంకల్పించడమైనది. అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



శ్రీ ప్రత్యంగిరా దేవి

శ్రీ ప్రత్యంగిరా దేవి (శ్రీ మహా ప్రత్యంగిరా దేవి) హిందూ సంప్రదాయంలో అత్యంత శక్తివంతమైన, ఉగ్ర రూపం కలిగిన దేవత. శత్రు వినాశనానికి, నరదృష్టి, చేతబడి వంటి నకారాత్మక శక్తుల నివారణకు ఈమెను పూజిస్తారు. సింహ ముఖం, స్త్రీ శరీరంతో దర్శనమిచ్చే ఈ తల్లిని "అథర్వణ భద్రకాళి" అని కూడా పిలుస్తారు. : శత్రు వినాశనం & విజయ ప్రాప్తి, నరదృష్టి, నకారాత్మక శక్తుల నివారణ, భయ నివారణ & మానసిక ధైర్యం, నవగ్రహ దోష నివారణ (ముఖ్యంగా రాహు-కేతు, శని దోషాలు) , ఆరోగ్య సిద్ధి & ప్రాణ రక్షణ, ఆర్థిక ఇబ్బందుల నుంచి విముక్తి కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని లోకకల్యాణం కొరకు శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



శ్రీ రాజరాజేశ్వరి దేవి

శ్రీ రాజరాజేశ్వరి దేవి హిందూ సనాతన ధర్మంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన, సర్వోత్కృష్టమైన శక్తి స్వరూపిణి. 'శ్రీవిద్య' లేదా 'శ్రీచక్ర' ఉపాసనలో ఈమెను లలితా త్రిపుర సుందరి అని కొలుస్తారు. రాజులకు రాజైన ఆ పరమశివుడికే మహారాణి (ఈశ్వరి) కాబట్టి ఈమెను "రాజరాజేశ్వరి" అని పిలుస్తారు. విశ్వాన్ని శాసించే మాతృమూర్తిగా, సృష్టి, స్థితి, లయ కారిణిగా దేవి పూజలు అందుకుంటుంది. రాజ్యాధికారం, సకల కార్యసిద్ధి & అఖండ విజయం, ఆర్థిక సమృద్ధి & దారిద్ర్య విముక్తి, మానసిక ప్రశాంతత, సుఖసంతోషాలు, శుభఫలితాలు కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని ప్రతిష్టించడం కొరకు సంకల్పించడమైనది. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని లోకకల్యాణం కొరకు శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



శ్రీ మానసా దేవి

శ్రీ మానసా దేవి హిందూ పురాణాలలో పరమశివుని మానస పుత్రికగా, సర్పాలకు అధిదేవతగా పూజలందుకుంటున్న అత్యంత శక్తివంతమైన దేవత. ఈ అమ్మవారిని ఆరాధించడం వల్ల సర్ప భయ నివారణ, కాలసర్ప దోష నివారణ, సంతాన ప్రాప్తి, విష నివారణ (ఆరోగ్య రక్షణ), సంపద, ఐశ్వర్యం కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో అమ్మవారిని లోకకల్యాణం కొరకు శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



శ్రీ రాధాకృష్ణులు

రాధాకృష్ణుల తత్వం అంటే కేవలం స్త్రీ-పురుషుల ప్రేమ కాదు. ఇది ఆత్మ (రాధ) పరమాత్మతో (కృష్ణుడు) ఐక్యమయ్యే ఆధ్యాత్మిక తత్వం. అహంకారాన్ని విడనాడటం, మరియు సమర్పణ భావానికి వీరిద్దరూ ప్రతీక. రాధాకృష్ణులను పూజించడం వలన అన్యోన్య దాంపత్యం & ప్రేమ లభ్యత, మానసిక ప్రశాంతత & ఆనందం, పాప విముక్తి & మోక్ష ప్రాప్తి, సంతాన ప్రాప్తి కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో లోకకల్యాణం కొరకు శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి రాధాకృష్ణులను ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .

**అష్టదిక్పాలకులు :** హిందూ పురాణాల ప్రకారం, 8 దిక్కులకు అధిపతులుగా ఉండి, ఆయా దిక్కులను సంరక్షించే దేవతలను అష్టదిక్పాలకులు అంటారు. తూర్పు దిక్కు: ఇంద్రుడు (దేవతల రాజు), ఆగ్నేయం : అగ్ని దేవుడు, దక్షిణం: యముడు , నైరుతి : నిర్రుతి, పడమర : వరుణుడు , వాయువ్యం : వాయు దేవుడు, ఉత్తరం: కుబేరుడు, ఈశాన్యం : ఈశానుడు (పరమేశ్వరుడు), సృష్టిలో అసమతుల్యత జరగకుండా, ప్రకృతి శక్తులు సమతుల్యతలో ఉండేందుకు ఈ అష్టదిక్పాలకులు బాధ్యత వహిస్తారని పురాణ ఇతిహాసాలు చెబుతున్నాయి. వాస్తు శాస్త్రంలో కూడా ఇల్లు లేదా నిర్మాణాలు నిర్మించేటప్పుడు ఈ దిశల నియమాలను పాటించి, అష్టదిక్పాలకుల అనుగ్రహాన్ని కోరుకోవడం మన సాంప్రదాయం. స్వయంభూగా వెలసిన ఆలయాల నమూనాల ఆధారంగా ఈ క్షేత్రంలో లోకకల్యాణం కొరకు శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి అష్టదిక్పాలకులను ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ దర్శించండి తరించండి .

# ప్రతిష్ఠ చేయనున్న దేవత మూర్తులు

సప్తమాతృకల ఆవిర్భావం గురించి ప్రధానంగా మార్కండేయ పురాణంలోని 'దేవీ మహాత్మ్యం' (దుర్గా సప్తశతి), దేవీ భాగవతం మరియు మత్స్య పురాణాలలో రెండు ముఖ్యమైన సందర్భాలు కనిపిస్తాయి. సప్తమాతృకల వైభవం: హిందూ శాక్తేయ (అమ్మవారిని పూజించే) సాంప్రదాయంలో సప్తమాతృకలు (ఏడుగురు తల్లులు) అత్యంత శక్తివంతమైన దేవతా సమూహం. "మాతృక" అంటే సృష్టికి మూలమైన తల్లి అని అర్థం. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు మొదలైన పురుష దేవుళ్ళలోని అంతర్గత సృజనాత్మక, రక్షణాత్మక శక్తులే స్త్రీ రూపాలను ధరించి సప్తమాతృకలుగా అవతరించాయి. సర్వదేవతలు ఆ పరాశక్తి యొక్క స్వరూపాలేనని నిరూపించే అద్భుతమైన ఘట్టం ఇది. "ఏ దేవుని రూపం, ఆభరణాలు, వాహనం ఎలా ఉంటాయో... అలాగే వారి శక్తులు కూడా అదే రూపంలో రాక్షస సంహారానికి కదలివచ్చాయి." దుర్గా సప్తశతి. స్వయంభూగా వెలసిన ఆలయ నమూనాలు మరియు మూలవిరాట్ నమూనాలను అనుసరిస్తూ "ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం" నందు సదాశివ మూర్తి వారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ స్వామివారిని దర్శించండి తరించండి .



శ్రీ సప్తమాతృకలలో మొదటి వారైన **శ్రీ బ్రాహ్మణిదేవి** బ్రహ్మ దేవుని శక్తిగా, ఆయన రూపంతో ఆవిర్భవించిన చైతన్య స్వరూపిణీయే "బ్రాహ్మణి దేవి". బుద్ధి మాంద్యత తొలగి, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. విద్యార్థులకు అత్యంత మేలు జరుగుతుంది. కళలు, సాహిత్యం, శాస్త్ర రంగాలలో ఉన్నవారికి సృజనాత్మకత పెరుగుతుంది. ఆధ్యాత్మిక సాధకులకు అహంకారం తొలగి, ఆత్మజ్ఞానం మరియు మానసిక ప్రశాంతత లభిస్తాయి. మాట్లాడే తీరులో స్పష్టత, సరస్వతీ కటాక్షం లభిస్తుంది. స్వయంభూగా వెలసిన అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



శ్రీ సప్తమాతృకలలో రెండవ వారైన **శ్రీ మహేశ్వరిదేవి** పరమశివుని చైతన్యం నుండి ఈమె ఆవిర్భవించింది. మహేశ్వరుడైన ఆ సదాశివుని శక్తి రూపమే "మహేశ్వరి". ఈమెను రౌద్రీ, శాంకరి అని కూడా పిలుస్తారు. ఈమెను పూజించడం వలన మనస్సులో ఉండే కోపం, ఆవేశం, అశాంతి తగ్గి ప్రశాంతత లభిస్తుంది. అకాల మృత్యు భయం, శత్రు భయం, రోగ భయాలు తొలగిపోయి ధైర్యం చేకూరుతుంది. ఈమెను పూజించడం వల్ల సమాజంలో గౌరవం, కీర్తి, పదిమందిని నడిపించే నాయకత్వ శక్తులు లభిస్తాయి. జాతకంలో శివ అనుగ్రహం లేని వారికి లేదా రాహు-కేతువుల దోషాలు ఉన్నవారికి ఈమె పూజ వల్ల ఉపశమనం లభిస్తుందని పురాణాలు తెలియజేస్తున్నాయి. స్వయంభూగా వెలసిన అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



శ్రీ సప్తమాతృకలలో మూడవ వారైన **శ్రీ కౌమారిదేవి** శరవణభవుడు, దేవసేనాపతి అయిన కుమారస్వామి చైతన్యం, తేజస్సు నుండి కౌమారి దేవి ఆవిర్భవించింది. కుమారస్వామి శక్తి స్వరూపం కాబట్టి ఈమెను "కౌమారి", "కుమారి" లేదా "కార్తికేయి" అని పిలుస్తారు. కౌమారి దేవిని ఆరాధించడం వల్ల ధైర్యం, ఆత్మవిశ్వాసం, శత్రు జయం & వివాదాల నివారణ, కుజ దోష నివారణ, సంతాన సౌఖ్యం వంటి ఫలితాలు లభిస్తాయని పురాణాలు తెలియజేస్తున్నాయి. స్వయంభూగా వెలసిన అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



శ్రీ సప్తమాతృకలలో నాల్గవ వారైన **శ్రీ వైష్ణవిదేవి** లక్ష్మీపతి, సృష్టిస్థితికారకుడైన శ్రీమహావిష్ణువు చైతన్యం నుండి ఈమె ఆవిర్భవించింది. మహావిష్ణువు స్వరూపమైన ఆ పరాశక్తియే "వైష్ణవి దేవి". ఈ అమ్మవారిని ఆరాధించడం వలన ఇంట్లో దారిద్ర్యం, ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయి లక్ష్మీ కటాక్షం సిద్ధిస్తుంది. సంపద, ధాన్య సమృద్ధి కలుగుతాయి. మహావిష్ణువు మరియు లక్ష్మీదేవి ఇద్దరి అనుగ్రహం ఒకేసారి లభిస్తుంది. కుటుంబంలో ఉన్న మనస్పర్థలు, గొడవలు తొలగిపోయి భార్యాభర్తలు, పిల్లల మధ్య ప్రేమానురాగాలు వృద్ధి చెందుతాయి. చేతిలో ఉన్న సుదర్శన చక్రం భక్తుల చుట్టూ రక్షణ కవచంగా నిలిచి, నరగోడడు, దిష్టి దోషాలు మరియు శత్రువుల కుతంత్రాల నుండి కాపాడుతుందని పురాణాలు తెలియజేస్తున్నాయి. స్వయంభూగా వెలసిన అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



శ్రీ సప్తమాతృకలలో ఐదవ వారైన **శ్రీ వారాహిదేవి** ముల్లోకాలను కాపాడే శ్రీమహావిష్ణువు యొక్క వరాహ అవతార శక్తి నుండి ఈమె ఆవిర్భవించింది. వరాహమూర్తి శక్తి స్వరూపమే ఈ "వారాహి దేవి". ఈ అమ్మవారిని ఆరాధించడం వలన శత్రువుల నుండి వచ్చే పీడలు, కుతంత్రాలు, కోర్టు వివాదాలు పూర్తిగా తొలగిపోతాయి. శత్రువులపై విజయం లభిస్తుంది. ఈమె వరాహ శక్తి కావడం వల్ల ఇల్లు, స్థలం, పొలం వంటి భూ వివాదాలు తొలగిపోతాయి. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నవారికి, వ్యవసాయం చేసేవారికి అమిత లాభాలు కలుగుతాయి. అమ్మవారి అనుగ్రహంతో మాట్లాడే మాట పలికితీరుతుంది. కోరిన కోర్కెలు త్వరగా నెరవేరుతాయి. చెడు దృష్టి, నరగోడడు, చేతబడి వంటి నకారాత్మక శక్తుల నుండి ఈమె భక్తులకు కవచంలా రక్షణ ఇస్తుందని పురాణాలు తెలియజేస్తున్నాయి. స్వయంభూగా వెలసిన అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము. కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



శ్రీ సప్తమాతృకలలో ఆరవ వారైన **శ్రీ ఇంద్రాణిదేవి** దేవతల రాజు, స్వర్గాధిపతి అయిన ఇంద్రుని తేజస్సు, శక్తి మరియు రూపం నుండి ఈమె ఆవిర్భవించింది. ఇంద్రుని శక్తి స్వరూపమే ఈ "ఇంద్రాణి దేవి". ఈ అమ్మవారిని ఆరాధించడం వలన సమాజంలో ఉన్నతమైన పదవులు, రాజకీయంగా లేదా ఉద్యోగపరంగా అధికారాలు లభిస్తాయి. పేరు ప్రఖ్యాతులు వృద్ధి చెందుతాయి. దరిద్రం తొలగిపోయి, జీవితంలో ఎలాంటి లోటు లేని భోగభాగ్యాలు, విలాసవంతమైన జీవితం సిద్ధిస్తుంది. ముఖ్యంగా స్త్రీలకు సౌభాగ్యం లభిస్తుంది. వివాహ బంధాలు బలపడతాయి. శత్రువుల నుండి వచ్చే ఆపదలు తొలగిపోతాయి. వజ్రాయుధ రక్షణ వలె అమ్మవారి అనుగ్రహం భక్తులను కాపాడుతుందని పురాణాలు తెలియజేస్తున్నాయి. స్వయంభూగా వెలసిన అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



శ్రీ సప్తమాతృకలలో ఏడవ వారైన **శ్రీ చాముండీదేవి** యుద్ధరంగంలో చండ-ముండులను సంహరించి, వారి శిరస్సులను జగన్మాతకు కానుకగా సమర్పించింది. "నువ్వు చండ ముండులను సంహరించావు కాబట్టి, ఈ లోకంలో ఇకపై 'చాముండా' (చాముండీ) అనే పేరుతో ప్రసిద్ధి చెందుతావు" అని వరమిచ్చింది. ఈ అమ్మవారిని ఆరాధించడం వలనఎంతటి భయంకరమైన భయాలైనా (మృత్యు భయం, చీకటి భయం, శత్రు భయం) అమ్మవారి నామస్మరణతో తొలగిపోతాయి. మనసుకు అపారమైన ధైర్యం కలుగుతుంది. చేతబడి, పిల్లికూతలు, నరఘోషలు, దిష్టి దోషాలు మరియు దుష్ట గ్రహాల పీడలు దేవి అనుగ్రహంతో పూర్తిగా తొలగిపోతాయి. నిలిచిపోయిన పనులు, తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్న వ్యవహారాలు చాముండీ పూజ వల్ల శీఘ్రంగా నెరవేరుతాయి. మనసులో ఉండే చెడు ఆలోచనలు, భ్రమలు తొలగిపోయి నిర్మలమైన బుద్ధి సిద్ధిస్తుందని పురాణాలు తెలియజేస్తున్నాయి. స్వయంభూగా వెలసిన అమ్మవారిని శాస్త్రోక్తంగా మంత్ర యంత్ర తంత్రాలను అనుసరించి లోకకల్యాణం కొరకు ప్రతిష్టించుచున్నాము కావున భక్తులు అందరూ అమ్మవారిని దర్శించండి తరించండి .



## 36 అడుగుల శ్రీ కాలభైరవ స్వామి  వారి విగ్రహ ప్రతిష్ఠ

“ఓం శివశక్తి పీఠం -  శంబాల నగరం“ నందు గంభీరం స్వరూపంలో అద్భుతంగా ప్రతిష్టించిన 36 అడుగుల శ్రీ కాలభైరవ స్వామి వారి విగ్రహం భక్తుల పాలిట అఖండ రక్షణ కవచంగా, భయవినాశకర రక్షక స్వరూపంగా విరాజిల్లుతోంది. కాలానికి అధిపతి, సకల సృష్టిని రక్షించే విశ్వేశ్వరుని ఉగ్రరూపమైన 36 అడుగుల శ్రీ కాలభైరవ స్వామి విగ్రహాన్ని నింగికెగసినట్టున్న నల్లని దివ్య మంగళ స్వరూపంతో, చేతిలో త్రిశూలాన్ని ధరించి, శునక వాహన సమేతుడై క్షేత్రపాలకుడిగా విరాజిల్లుతున్నారు. జాతకంలో రాహు-కేతువుల వల్ల కలిగే కాలసర్ప దోషాలు, శని మహాదశ లేదా ఏల్నాటి శని ప్రభావం,చేతబడి, నరగోడడు, దిష్టి దోషాలు, కాలానికి అధిపతి కావడం వల్ల అకాల మృత్యు భయాలు, ప్రమాదాల భయం తొలగిపోయి పూర్ణ ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. మనసులోని ఆందోళన, డిప్రెషన్ నశిస్తాయి. వ్యాపారంలో, ఉద్యోగంలో లేదా కోర్టు కేసులలో ఇబ్బంది పెట్టే శత్రువుల కుతంత్రాలు స్వామివారి అనుగ్రహంతో తొలగిపోతాయి

## 36 అడుగుల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ

“ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం“ నందు అత్యంత వైభవంగా, శోభాయమానంగా ప్రతిష్టించిన 36 అ.ల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహం భక్తుల పాలిట కల్పవృక్షంగా, ఒక అద్భుత ఆధ్యాత్మిక వైభవంగా విరాజిల్లుతోంది. శైవ, శాక్తేయ తత్త్వాల ప్రకారం శివ తత్త్వం నుండి పృథ్వీ తత్త్వం వరకు గల సమస్త 36 విశ్వతత్త్వాలకు స్వామివారే అధిపతి అని చాటిచెప్పడానికే ఈ విగ్రహాన్ని 36 అడుగుల ఎత్తులో నిర్మించారు. జాతకంలో తీవ్రమైన కుజదోషం, కాలసర్పదోషం, వివాహంలో ఆటంకాలు ఉన్నవారు ఈ క్షేత్రాన్ని దర్శించుకుని స్వామివారికి అభిషేకం లేదా పూజ జరిపిస్తే దోషాలన్నీ తొలగిపోయి శీఘ్రంగా వివాహం జరుగుతుంది. సుబ్రహ్మణ్యేశ్వరుడు సంతాన ప్రదాత. సంతానం లేక బాధపడే దంపతులు స్వామివారిని దర్శిస్తే సద్గుణాలు కలిగిన సంతానం కలుగుతుందని నమ్మకం. దేవసేనాపతి అయిన కుమారస్వామి అనుగ్రహంతో మానసిక భయాలు, పిరికితనం తొలగిపోయి అపారమైన ధైర్యం వస్తుంది. కోర్టు కేసులు, శత్రు పీడల నుండి విముక్తి లభిస్తుంది. ముఖ్యంగా చర్మ వ్యాధులు, రక్త సంబంధిత అనారోగ్యాలతో బాధపడేవారికి స్వామివారి విభూది ప్రసాదం ఒక అద్భుత ఔషధంగా పనిచేస్తుంది.



# కార్యక్రమముల వివరాలు

| | | |
|---|---|---|
| ది. 25-06-2026<br>గురువారం | : | సాయంత్రం 4 గం.లకు వినాయక పూజ, పుణ్యాహవచనం, యజమాన సంకల్పం, ప్రవేశ బలి, గ్రామ శాంతి, వాస్తు శాంతి |
| ది. 26-06-2026<br>శుక్రవారం | : | ఉదయం 8 గం.లకు వినాయక పూజ, పుణ్యాహవచనం, యజమాన సంకల్పం, పంచగవ్యం, గణపతి హోమం, శ్రీ రుద్ర హోమం, శ్రీ సదా శివ మూర్తి హోమం, శ్రీ చండి హోమం, రాజశ్యామల హోమం,లలితా హోమం అగ్నిసంగ్రహణం, తీర్ధ సంగ్రహణం<br>ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 4 గం.లకు వినాయక పూజ, పుణ్యాహ వచనం, యజమాన సంకల్పం, పంచగవ్యం, భైరవ హోమం, వారాహి హోమం, శత్రు సంహారక సుబ్రహ్మణేశ్వర హోమం<br>యాగశాల ప్రాంగణంలో సాయంత్రం 4 గం.లకు వినాయక పూజ, పుణ్యాహవచనం, యాజమాన సంకల్పం, పంచగవ్యం, అంకురార్పణం, రక్షాబందనం, సూర్య పూజ, మండపా పూజ, వేదికార్చన, సమస్త దేవతా ఆవాహనం పూజ, సమస్త దేవతా హోమం, నవాగ్ని యాగా పూజ హోమం, పూర్ణాహుతి, ఉపచారం, దీపారాధన |
| ది. 27-06-2026<br>శనివారం | : | ఆలయ ప్రాంగణంలో ఉదయం 6 గం.లకు వినాయక పూజ, పుణ్యాహవచనం, యాజమాన సంకల్పం, పంచగవ్యం, అష్టాదశ క్రియా, నేత్ర ఉన్మిలనం, గోదర్శనం, కన్యకాదర్శనం, సుమంగళి దర్శనం, సన్యాసి దర్శనం, బ్రాహ్మణ దర్శనం, యాజమాన దర్శనం, ధన్యదర్శనం, భక్త జనదర్శనం, సయనాదివాసం, ఉదయం 10.30 నుండి 11.30 గం.లకు విగ్రహ ప్రతిష్ట<br>యాగశాల ప్రాంగణంలో ఉదయం 6 గం.లకు వినాయక పూజ, పుణ్యాహవచనం, యాజమాన సంకల్పం, పంచగవ్యం, గణపతి హోమం, నవగ్రహ హోమం, రుద్ర హోమం, చంద్ర భగవాన్ పూజ, సూర్య పూజ, మండప పూజ, నవగ్ని యాగపూజ, 11 గం.లకు పురాహుతి, ఉపచారం దీపారాధన<br>యాగశాల ప్రాంగణంలో సాయంత్రం 4 గం.లకు వినాయక పూజ, పుణ్యాహవచనం, యాజమాన సంకల్పం, సోమకుంబ పూజ, సూర్య పూజ, మండప పూజ, వేదికార్చన, సమస్త దేవత ఆవాహన పూజ, సమస్త దేవత హోమం, నవాగ్ని యాగపూజ, మూలమంత్ర హోమం, విశేష ఔషధ ద్రవ్య హోమం, పూర్ణాహుతి, దీపారాధన<br>ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 5 గం.లకు సమస్త దేవత అష్టబంధన సమర్పణం |
| ది. 28-06-2026<br>ఆదివారం | : | ఉదయం 8 గం.లకు వినాయక పూజ, పుణ్యాహవచనం, యాజమాన సంకల్పం, సోమకుంబపూజ, సూర్య పూజ, మండప పూజ, వేదిక అర్చన, సమస్త దేవత అవహనం పూజ, సమస్త దేవతాహోమం, విశేష న్యాసం నవాగ్ని పూజ, నవగ్ని యాగా పూజ విశేష మూల మంత్రం వేద మంత్రం హోమం, శ్నవాది హోమం, అస్త్ర హోమం 11 గం.లకు పూర్ణాహుతి, ఉపచారం, దీపారాధన<br>సాయంత్రం 4 గం.లకు వినాయక పూజ, పుణ్యాహవచనం, పుణ్యాహవచనం, సోమకుంబపూజ, సూర్య పూజ, మండపపూజ, వేదికార్చన, సమస్త దేవత ఆవహనం పూజ, సమస్త దేవతాహోమం, విశేష న్యాసం నవాగ్ని పూజ, విశేష మూలమంత్ర వేదమంత్ర హోమం, శ్నవాది హోమం, అస్త్ర హోమం 11 గం.లకు పూర్ణాహుతి, ఉపచారం, దీపారాధన |
| ది. 29-06-2026<br>సోమవారం | : | ఉదయం 6 గం.లకు వినాయక పూజ, యాజమాన సంకల్పం, పుణ్యాహవచనం, సోమకుంబపూజ, సూర్యపూజ, మండపపూజ, వేదికార్చన, సమస్తదేవత అవహనం పూజ, సమస్తదేవతా హోమం, విశేష న్యాసం నవాగ్ని పూజ, అస్త్రహోమం, పూర్ణాహుతి, యంత్ర దానం, కలశం ప్రదక్షణం, 9.30 నుండి 10.30 గం.లకు సమస్త విమాన గోపుర సమస్త మూలస్థాన దేవత కుంభాభిషేకం, అలంకారం, దీపారాధన, యాజమాన ప్రసాద వితరణ<br>ఉదయం 11 గం.లకు సప్త దేవతా కళ్యాణం |

**గమనిక :** భక్తులందరూ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారు అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము మరియు ప్రతీ రోజు భక్తుల కొరకు అన్నప్రసాద వితరణ జరుగును.

## ఓం శివశక్తి పీఠం - శంబాల నగరంలో ఉన్న మహిమాన్వితమైన అష్టాదశ శక్తి పీఠాలు

సనాతన ధర్మంలో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి (రాజరాజేశ్వరి లేదా షోడశిగా పిలువబడే) అత్యంత ప్రధానమైన శక్తి స్వరూపిణి. ఆమెకు భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన ప్రధాన ఆలయాలైన త్రిపుర, ఉత్తర ప్రదేశ్ లోని నైమిశారణ్యంలో గల దేవాలయాల నమూనాలు, మూలవిరాట్ నమూనాలను అనుసరించి ఓం శివ శక్తి పీఠం నందు లలితా దేవి ప్రధాన ఆలయంగా ఉపలయలుగా అష్టాదశ శక్తిపీఠ ఆలయాలు నిర్మించడం జరిగింది.

హిందూ పురాణాల ప్రకారం, దక్ష ప్రజాపతి నిర్వహించిన యజ్ఞంలో తండ్రి దక్షుడు సతీదేవిని మరియు శివుడుని అందరి ముందు తీవ్రంగా అవమానిస్తాడు. పతికి జరిగిన అవమానాన్ని, తండ్రి చేసిన ద్రోహాన్ని తట్టుకోలేక సతీదేవి తీవ్ర మనోవేదనకు గురై, అక్కడికక్కడే ఆ యజ్ఞ గుండంలో దూకి ప్రాణత్యాగం చేస్తుంది. ఈ వార్త తెలిసిన శివుడు తీవ్ర ఆగ్రహోదగ్రుడవుతాడు. ఆయన క్రోధం నుండి 'వీరభద్రుడు', 'భద్రకాళి' జన్మించి దక్షుడి యజ్ఞాన్ని ధ్వంసం చేస్తారు, దక్షుడి తల నరికేస్తారు. కానీ, సతీదేవి వియోగాన్ని భరించలేక సతీదేవి దేహాన్ని భుజంపై వేసుకుని, దుఃఖంతో ముల్లోకాలూ తిరుగుతూ ప్రళయ తాండవం చేస్తున్న శివుడి ఉగ్ర రూపం వల్ల సృష్టి అంతా అంతమైపోయే పరిస్థితి వస్తుంది. సృష్టిని కాపాడటానికి మరియు శివుడిని ఆ మోహం, దుఃఖం నుండి బయటకు తీసుకురావడానికి విష్ణుమూర్తి తన సుదర్శన చక్రాన్ని ప్రయోగిస్తాడు. అలా సతీదేవి శరీర భాగాలు, ఆమె ధరించిన ఆభరణాలు భూమిపై మొత్తం 108 ప్రదేశాలలో పడ్డాయి వాటినే "శక్తి పీఠాలు" అంటారు. అందులో అత్యంత ప్రధానమైనవి 18 శక్తిపీటాల అమ్మవార్లైన శాంకరి, కామాక్షి, శృంఖల, చాముండేశ్వరి, జోగులాంబ, భ్రమరాంబికా, మహాలక్ష్మి, రేణుకా దేవి (ఏకవీరికా), మహాకాళి , పురుహూతికా, బిరజా దేవి, మాణిక్యాంబ, కామాఖ్య, మాధవేశ్వరి, జ్వాలాముఖి, సర్వమంగళ, విశాలాక్షి, శారదా దేవి ఉపాలయలను లలితా దేవి ప్రధాన ఆలయంగా ఓం శివ శక్తి పీఠం నందు ప్రతిష్టించడమైనది. ప్రసిద్ధమైన ఆలయ నమూనాలు, మూలవిరాట్ నమూనాల దేవతల స్వరూపాలు అనుసరించి "ఓం శివశక్తి పీఠం - శంబాల నగర్" నందు ప్రతిష్టించడం జరిగింది.



# ఓం శివశక్తి పీఠం - శంబాల నగరంలో ఉన్న మహిమాన్వితమైన ద్వాదశజ్యోతిర్లింగాలు



శ్రీ తారకేశ్వర స్వామి

సృష్టి, స్థితి, లయకారకుడైన ఆదిమూల పరమశివుని పవిత్ర స్వరూపమే శ్రీ తారకేశ్వర స్వామి. ఆయన అర్ధాంగి, ఆదిపరాశక్తి అయిన పార్వతీదేవి పూర్వజన్మలో సతీదేవిగా తండ్రి దక్షుడి యజ్ఞవాటికలో ఆత్మహుతి చేసుకుని, తదుపరి జన్మలో హిమవంతుని పుత్రిగా 'పార్వతి' అనే నామంతో జన్మించి, కఠోర తపస్సుతో శివుడిని పతిగా పొందింది. లోకకల్యాణం కోసం ఆమె దుర్గ, కాళి రూపాల్లో రాక్షస సంహారం చేసింది. పశ్చిమ బెంగాల్‌లోని తారకేశ్వర్ ఆలయ నమూనా ఆధారంగా "ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం" నందు తారకేశ్వర స్వామి ప్రధాన ఆలయాన్ని, దాని చుట్టూ 12 ద్వాదశ జ్యోతిర్లింగాలను ఉపాలయాలుగా నిర్మించారు. హిందూ పురాణాల ప్రకారం ఒకసారి బ్రహ్మ, విష్ణువు తమ ఇద్దరిలో ఎవరు గొప్ప అనే విషయంపై వాగ్వివాదానికి దిగారు. అప్పుడు పరమేశ్వరుడు కలహాన్ని ఆపడానికి వారివురు మధ్య ఒక ప్రకాశవంతమైన జ్యోతి స్థంభం వలే వెలిశాడు. అప్పుడు శివుడు, బ్రహ్మ విష్ణువులతో అగ్నిస్తంభం ఆది అంతాలను కనిపెట్టమని, ఎవరు ముందుగా కనిపెడితే వారే గొప్ప అని చెప్పాడు. అప్పుడు బ్రహ్మ ఊర్ధ్వ లోకానికి వెళ్లగా, విష్ణువు పాతాళ లోకానికి వెళ్ళాడు. విష్ణువు నిజాయతీగా తాను అగ్నిస్తంభం మొదలు కనిపెట్టలేకపోయానని ఒప్పుకుంటే, బ్రహ్మ మాత్రం తాను కనిపెట్టానని అందుకు సాక్షిగా కేతకి పుష్పాన్ని, గోవును చూపించాడు. కానీ బ్రహ్మ అబద్ధమాడాడని గ్రహించిన శంకరుడు బ్రహ్మకు భూలోకంలో పూజలుండవని, కేతకి పుష్పం పూజకు పనికిరాదని శపించెను. గోవు తలతో అవునని చెప్పి, తోకతో కాదని చెప్పింది కాబట్టి గోవు తోకకు మాత్రమే పూజార్హత ఉంటుందని శపించాడు. పరమ శివుడు వెలసిన ఈ స్తంభం నుంచి ఏర్పడిన పన్నెండు జ్యోతిర్లింగాలు.

1) సౌరాష్ట్రంలో సోమనాథ లింగంగా, 2) శ్రీశైలంలో మల్లిఖార్జున లింగంగా, 3) ఉజ్జయినిలో మహాకాళేశ్వరలింగంగా, 4) అమరేశ్వరంలో ఓంకారేశ్వర లింగంగా, 5) ప్రజ్వల్యంలో వైద్యనాథలింగంగా, 6) డాకిన్యాంలో భీమశంకరలింగంగా,7) సేతుబంధములో (రామేశ్వరం) రామేశ్వరలింగంగా, 8) దారుకావనములో నాగేశ్వరలింగంగా, 9) కాశీలో విశ్వేశ్వరలింగంగా, 10) గౌతమితటములో త్రయంబకేశ్వరలింగంగా, 11) హిమాలయాలలో కేదారేశ్వరలింగంగా, 12) దేవగిరిలో మృష్టీశ్వరలింగంగా భూమిపై ద్వాదశ జ్యోతిర్లింగాలుగా విరాజిల్లుతున్నాయి. హిందువులు ఈ ద్వాదశ జ్యోతిర్లింగాలను అత్యంత పవిత్రమైనవిగా భావిస్తారు. ప్రతి జ్యోతిర్లింగం శివుని అనంతమైన ఉనికిని సూచిస్తుందని విశ్వాసం. ఈ పన్నెండు జ్యోతిర్లింగాలు వెలసిన ప్రదేశాలలో ఆలయాలు అక్కడ దేవతామూర్తులు నమూనాలు ఏవిధంగా ఉంటాయో అదేవిధంగా ఈ "ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం" లో తారకేశ్వర స్వామి ప్రధాన శివాలయంగా ఈ పన్నెండు జ్యోతిర్లింగాలు ఉపాలయాలు నిర్మాణం దేవతామూర్తులను ప్రతిష్ఠించడం జరిగింది.



సోమనాథ లింగం



మల్లిఖార్జున లింగం



మహకాళేశ్వర లింగం



ఓంకారేశ్వర లింగం



వైద్యనాథ లింగేశ్వర



భీమశంకర లింగం



రామేశ్వర లింగం



నాగేశ్వర లింగం



విశ్వేశ్వర లింగం



త్రయంబకేశ్వర లింగం



ఘృష్ణేశ్వర లింగం



కేదారేశ్వర లింగం


ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం
రూట్ మ్యాప్
స్కాన్ చేయండి
ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం
భూలోకంలో కైలాశ వైకుంఠ మహాశక్తి విశిష్ట పుణ్యక్షేత్రం,
బలరామకృష్ణనగర్, గాదరాడ, కోరుకొండ మండలం, తూ.గో. జిల్లా
ఆంధ్రప్రదేశ్ -533289
సెల్ : 8297869999, 8297879999
website : www.omsivasakthipeetam.org
email : omsivasakthipeetamgadarada@gmail.com
శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు
రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు
శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి గారు
జనసేన పార్టీ నాయకురాలు
ఓం శివశక్తి పీఠం - శంబాల నగరం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు